క్లుప్తంగా

వ్యవసాయ క్షేత్రం సందర్శన

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామ పరిధిలోని వ్యవసాయ క్షేత్రాన్ని హుజూర్‌నగర్ ఏడీఏ సంధ్యారాణి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వరికి సోకే తెగుళ్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఆమె వెంట వ్యవసాయ విస్తరణాధికారి త్రివేణి, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ పొలిశెట్టి రామయ్య, రైతులు పగిడి వెంకన్న తదితరులు ఉన్నారు.

విద్యార్థులు పరీక్షలంటే ఆందోళన చెందొద్దు

చిలుకూరు : విద్యార్థులు పరీక్షలంటే ఆందోళన చెందొద్దని విజయీభవ ట్రస్టు నిర్వాహకుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు చారుగుంట్ల రాజశేఖర్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ అధ్యాపకుడు పోతుగంటి నాగేశ్వరరావు, కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఉపేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నడిగూడెంలో తాగు నీటి ఎద్దడి



ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

నడిగూడెం : మండల కేంద్రంలో గత కొద్ది రోజులు తాగు నీటి ఎద్దడి మొదలైంది. నీటి సరఫరా చేసే రెండు విద్యుత్ మోటార్లు ఇటీవల కాలిపోయాయి. దీంతో గ్రామంలోని పలువురి ఇళ్లలో బావుల నుంచి నీటిని తోడి గ్రామంలోని పలు కాలనీలకు ట్యాంకర్ ద్వారా అందిస్తున్నారు. ఇప్పటికే ఒక బోరుకు మరమ్మతులు చేయగా మరొక బోరుకు మరమ్మతులు చేయాల్సి ఉంది. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రస్తుత వేసవిలో తాగు నీటి సమస్యపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్‌గా వెంకటేశ్వరరావు



హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో గల శ్రీఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా స్థానికుడు సాతులూరి వెంకటేశ్వర్‌రావు నియమితులయ్యారు. మంగళవారం జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డిల సమక్షంలో చైర్మన్, పాలకవర్గం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ చీకూరి సోమయ్య, ఎంపీటీసీ చీకూరి రాజు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎస్‌కే. హుస్సేన్, సుందరయ్య, ధర్మకర్త నారాయణ, వెంకటనారాయణ, శ్రీనివాసరావు, చినవెంకటేశ్వరరావు, బారు వెంకటేశ్వరరావు, దస్తగిరి, సీతయ్య పాల్గొన్నారు.

ప్రీతికి కొవ్వొత్తులతో నివాళి



కోదాడలో ర్యాలీ నిర్వహిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

కోదాడఅర్బన్ : విద్యా సంస్థల్లో బాలికలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో టీఎస్ యూటీఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో మెడిసిన్ విద్యార్థిని ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీదేవి, ఆడిట్ కమిటీ సభ్యులు జనార్దన్‌రావు, లక్ష్మీనారాయణ, మోతీలాల్, పిచ్చయ్య, బాలరాజు, బాబు, ఆంజనేయులు, సుధాకర్, బావసింగ్, కిశోర్‌బాబు, నందలాల్, శ్రీనివాసచారి, సైదిరెడ్డి, హర్షవర్ధన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల డైరీ ఆవిష్కరణ

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండల ఫొటో, వీడియోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన డైరీని మంగళవారం మండల తహసీల్దార్ వాసిమళ్ల సరిత ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా సలహాదారులు శ్రీనివాసాచారి, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, చందమళ్ల శ్రీరాములు, చిట్టిబాబు, నర్సింహాచారి, చరణ్, రవి, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, గౌసు, మహేష్ తదితరులున్నారు.

దర్గా అభివృద్ధికి నిధులు

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి రూ.8 లక్షలు, జెడ్పీ చైర్మన్ దీపికాయుగంధర్ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరైనట్లు ఎంపీపీ భూక్యా గోపాల్, జెడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతీలాల్ తెలిపారు. మంగళవారం జాన్‌పహాడ్ దర్గా వద్ద రూ.13 లక్షల నిధులతో చేపట్టిన సీసీరోడ్డు పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రూపావత్ గౌరిరాజు, ఎంపీటీసీలు బాణావత్ విజయ, కవిత, నీమానాయక్, వెంకటి, దర్గా పూజారి జానీ, రాములు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం



హుజూర్‌నగర్ : ప్రయోగాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న ఆర్డీఓ వెంకారెడ్డి



నడిగూడెం : సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడఅర్బన్ : భారతరత్న, సర్ సీవీ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ పరిశోధన పరికరాన్ని ధ్రువపరిచిన రోజు సందర్భంగా గురువారం పట్టణ పరిధిలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, అకడమిక్ సలహాదారుడు పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, సీహెచ్ నాగార్జునరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

మఠంపల్లి : మండలంలోని బీల్యానాయక్‌తండా జెడ్పీహెచ్‌ఎస్‌లో సైన్స్ డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి హెచ్‌ఎం రాజేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను విద్యార్థులు తిలకించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, నర్మద, రమాదేవి, ఉపేందర్‌రెడ్డి, పీఎస్ హెచ్‌ఎం ఎస్‌కె. మస్తాన్, సైదులు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు ఉన్నారు.

ప్రయోగాత్మక విద్యతో సృజనాత్మకత

నేరేడుచర్ల : ప్రయోగాత్మక విద్యతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని స్థానిక అంజలి స్కూల్ ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి అన్నారు. మంగళవారం సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాగా విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ సుంకరి క్రాంతికుమార్, ఉపాధ్యాయులు ఆదినారాయణ, వీరాంజనేయులు, యాకూబ్, రవీందర్‌రెడ్డి, నాగ ప్రసాద్, శ్రీని వాస్‌రెడ్డి ఉన్నారు.

దిర్శించర్లలో ..

మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. హెచ్‌ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, యాదగిరి ఉన్నారు.

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ పాఠశాల, గ్లోబస్ ఇంటర్నేషనల్ స్కూల్, ఆచార్యులగూడెం ప్రాథమిక పాఠశాల, మండల పరిధిలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, శ్రీ సాయి పబ్లిక్ స్కూల్, రామాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిరిపురం ఉన్నత పాఠశాలల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎండీ.సలీం షరీఫ్ రామాపురం ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే గురుకుల పాఠశాల, శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ప్రదర్శన ఆకట్టుకున్నది. ప్రిన్సిపాళ్లు ధన విజయలక్ష్మి, బుస్సా సులోచన, ప్రధానోపాధ్యాయులు యలమర్తి శౌరి, రామదాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : సీవీ రామన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఐడియల్ హైస్కూల్, రామపురం పరిధిలోని ప్రియా ఎడ్యుకేషనల్ అకాడమీలో సైన్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ పరికరా లను తయారు చేసి ప్రదర్శించారు. కరస్పాండెంట్ రమణకుమార్, వెంకటేశ్వరరావు, శౌరి బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయోగాత్మక విద్యాబోధనతో విద్యార్థులకు మేలు

హుజూర్‌నగర్ : విద్యార్థులకు ప్రయోగాత్మకంగా విద్యాబోధన చేయాలని ఆర్డీఓ వెంకారెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో మంగళవారం సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను ఆయన పరిశీలించి, వారితో మాట్లాడి ప్రాజెక్టు ప్రాముఖ్యత గురించి తెలుసుకుని అభినందించారు. హెచ్‌ఎం పీవీ రమణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎండీఆర్ హైస్కూల్‌లో..

పట్టణంలోని ఎండీఆర్ హైస్కూల్‌లో సైన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్న పరికరాలను తయారు చేసి ప్రదర్శించారు. ఎంపీడీఓ శాంతాకుమారి, ఎంఈఓ సైదానాయక్, ఎస్‌ఐ వెంకటరెడ్డి, జేవీవీ నాయకులు ఆంజనేయులు, కె.సైదులు, మక్బూల్ పాషా, స్కూల్ అధినేత దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి దందా చేస్తే కఠిన చర్యలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడరూరల్ : దోరకుంటలో కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడ : పట్టణంలో కొందరు అధికార పార్టీ నేతల పేర్లు చెప్పి మట్టి దందా చేస్తున్నారని, అలాంటి వారిపై ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. మంగళవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటి అవసరాల నిమిత్తం వాడే మట్టిని ట్రక్కుకు రూ.700లకు మించి అమ్మితే పోలీసులకు ఫిర్యాదు చేయలని సూచించారు. కోదాడలో నలుగురు వ్యక్తులు అక్రమ వ్యాపారం చేస్తున్నారని, గతంలో వారిని పిలిపించి హెచ్చరించానని చెప్పారు. ఇక వారు పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో తాను పోలీస్, రెవెన్యూ అధికారులకు మట్టి అధిక రేట్లకు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించానని, కానీ అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఒక్కరు కూడా ఫిర్యాదు చేయకపోవడం శోచనీయమన్నారు. మట్టి దందాలో తమ పార్టీ వారు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మట్టి విషయంలో కొందరు తమపై బురద జల్లుతున్నారని, అలాంటి వారు తగిన ఆధారాలు ఉంటే చూపాలన్నారు. కోదాడ నియోజకవర్గంలో అక్రమ వ్యాపారాలు చేయాల్సిన అవసరం తనకు లేదని 15 సంవత్సరాలుగా కోదాడలో నిజాయితీగా రాజకీయాలు చేస్తున్నానన్నారు.

గడపగడపకూ సంక్షేమ పథకాలు

కోదాడరూరల్ : తెలంగాణలో గడపగడపకూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దోరకుంటలో కల్యాణలక్ష్మి, పార్టీ ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీతో పాటు పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్ ముత్తవరపు ఆంధ్రజ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్, దాసరి వీరబాబు, బూరేల కరుణాకర్ ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..



వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరి ఎస్సీ కాలనీలోని గల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరెడ్డి, ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి, జ్యోతి, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

- డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి

నేరేడుచర్ల : వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని కోదాడ డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోదాడ ఎంవీఐ వీరేంద్ర నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడారు. లారీలు, టిప్పర్లు పరిమితికి మించిన కంకర, డస్ట్ లోడ్‌తో వెళ్లతున్నాయని, వాహనాల బాడీ కంటే ఎక్కువ లోడుతో వెళ్లడం వల్ల అవి రోడ్డుపై పడి వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. అధిక లోడుతో వెళ్లే వాహనాలకు జరిమానా వేస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఎంవీఐ వీరేందర్‌నాయక్ మాట్లాడుతూ ట్యాక్సీ చెల్లించకుండా రోడ్లపై తిరుగుతున్న కమర్షియల్ వాహనాలైన నాలుగు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. నేరేడుచర్లలో రెండు ట్రాక్టర్లు, గరిడేపల్లిలో రెండు ట్రాక్టర్లు పట్టుకొని కేసులు నమోదు చేశామన్నారు.

పౌర హక్కులపై అవగాహన ఉండాలి



హుజూర్‌నగర్‌రూరల్ : మాట్లాడుతున్న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

హుజూర్‌నగర్‌రూరల్ : భారత రాజ్యాంగంలో కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అమరవరంలో నిర్వహించిన పౌర హక్కులపై అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జుల సుజాతతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో అందరికి సమాన అవకాశాలు ఉంటాయని, కులమత వర్గ విభేదాలు లేకుండా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ కట్టా వెంకటరెడ్డి, ఆర్‌ఐ సూర్యనారాయణ, కార్యదర్శి సైదులు, వార్డు సభ్యులు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజం నిర్మించాలి

నడిగూడెం : అసమానతలు లేని సమాజం నిర్మించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చాకిరాల ఎస్సీ కాలనీలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆమె మాట్లాడారు. అనంతరం ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎస్‌ఐ పి.ఏడుకొండలు, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, సర్పంచ్ వీరస్వామి, ఏపీఎం రామలక్ష్మి, ఆర్‌ఐ.గోపాలకృష్ణ, ఈసీ ఉమ్లానాయక్, కార్యదర్శి భూలక్ష్మి పాల్గొన్నారు.

ఇతరుల హక్కులకు భంగం కలిగించొద్దు

నేరేడుచర్ల : ప్రతిఒక్కరూ తమ హక్కులను కాపాడుకోవాలని, ఇతర హక్కులకు భంగం కలిగించొద్దని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని రెండవ వార్డులో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మేనేజర్ అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చిల్లెపల్లిలో..

మండలంలోని చిల్లెపల్లిలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మనోజ్‌కుమార్, ఆర్‌ఐ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులున్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు



కోదాడఅర్బన్ : బీజేపీ కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

కోదాడఅర్బన్ : తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య అమలు చేస్తామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కోదాడలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో నిర్వహించిన ప్రజా గోస -బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత వైద్యం అందించడంతో పాటు రైతులకు భారంగా మారిన ధరణిని రద్దు చేస్తామని స్పష్ట చేశారు. అదే విధంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 28 లక్షల మంది నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ అనేక వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు.. శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, నాయకులు కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, హనుమంతరావు, కృష్ణయ్య, శ్రీనివాసరావు, ప్రమీల, వెంకటేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వేపలసింగారంలో స్ట్రీట్ కార్నర్ సమావేశం

హుజూర్‌నగర్‌రూరల్ : ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న సీఎం కేసీఆర్ తన కొడుకు, బిడ్డ, అల్లుడికి తలా ఒక ఉద్యోగం ఇచ్చి నెలకు రూ. 25 లక్షల జీతం ఇస్తున్నాడని బీజేపీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పాలక్ దాసరి మల్లేశం ఆరోపించారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని వేపలసింగారంలో జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డితో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. అనంతరం శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశంలో చేస్తున్న సంస్కరణలు చూసి ప్రపంచ దేశాలే అయనను పొగుడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి అంబళ్ల నరేష్, పార్టీ మండల అధ్యక్షుడు కుందురు కోటిరెడ్డి, మాడుగుల లక్ష్మీనారాయణ, పాపారావు, ఉమామహేశ్వరరావు, జనార్దన్‌రెడ్డి, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు.. క్షేమేంద్ర మహాకవి సంస్కృతంలో రాసిన సమయ మాతృక కావ్యాన్ని తెలుగులోకి వేశ్యమాత పేరుతో అనువదించారు. ఆ గ్రంథాన్ని కోదాడ ఎస్వీ విద్యా సంస్థల చైర్మన్ ఎం.సైదేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన కవి, రిటైర్డు అధ్యాపకుడు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు మంగళవార ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిప్రగఢ భరతరావు మాట్లాడుతూ వేయి సంవత్సరాల నాటి కాశ్మీర సమాజం ఈ పుస్తకంలో కళ్లకు కట్టినట్టుగా వర్ణించబడిందని తెలిపారు. అనంతరం సంస్కృత కావ్యాన్ని తెలుగులో అనువదించిన శ్రీనివాసరావును వక్తలు, సభికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుర్రా జితేంద్రబాబు, పి.కృష్ణమూర్తి, ఎస్ఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం టైలర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నేరేడుచర్లలో విలియమ్స్ హోవే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టైలర్లు

హుజూర్‌నగర్ : ప్రభుత్వం టైలర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని టైలర్స్ అసోసియేషన్ జిల్లా నాయకుడు షేక్ బాజీ ఉల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శి కె.డేవిడ్ కోరారు మంగళవారం హుజూర్‌నగర్‌లో దర్జీలు టైలర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టైలర్స్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. టైలర్స్ యూని యన్ జిల్లా, మండల నాయకులు మామిడి శ్రీరా ములు, సిగ సత్యం, పి.సతీష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకన్న, రామకృష్ణ, సాగర్, మట్టయ్య, రమేష్, రామారావు పాల్గొన్నారు.

దర్జీలకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

కోదాడఅర్బన్ : రెడిమెడ్ బట్టలు రావడంతో దర్జీలకు ఆదరణ కరువైందని, కావున దర్జీలకు ప్రభుత్వం చేయూతనివ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.ముత్యాలు, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.సూర్యప్రకాష్ అన్నారు. మంగళవారం కోదాడలో నవోదయ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ కొనుగొన్న ఎలియాస్ హోవే చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు చాంద్‌పాషా, ప్రధాన కార్యదర్శి అల్లాబక్షు, ఎస్కె జానిమియా, పాషా, జానీ, నాగాచారి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పానుగోడు గ్రామంలో..

గరిడేపల్లి : మండలంలోని పానుగోడు గ్రామంలో పానుగోడు టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విలియమ్స్ హోవే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎస్‌కే అబ్దుల్, అధ్యక్షుడు రాపోలు లక్ష్మయ్య, కార్యదర్శి రామరాజు, కోశాధికారి రామకృష్ణ, ఎస్‌కే బాలసైదులు, సంధ్య, అరుణ, రమణ తదితరులు ఉన్నారు.

మఠంపల్లి : మఠంపల్లిలో టైలర్స్ డేను మంగళవారం స్థానిక బాపూజీ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుట్టు మిషన్ కునుగొన్న విలియమ్స్ హోవే జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు పిండిప్రోలు రామచంద్రయ్య, ఏడుకొండలు, నరసింహారావు, సాంబశివరావు, లక్ష్మీనారాయణ, లింగయ్య, మురళి, అనిల్, హనుమంతు, రంగయ్య, ఆంజనేయులు తదితరులున్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్ల టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నేరేడుచర్లలో మంగళవారం టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విలియమ్స్ హోవే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం యూనియన్ మండల అధ్యక్షుడు ఎస్‌కే .జాన్‌పాష టైలర్స్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే బషీర్, జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు, లతీఫ్, టైలర్లు రాము, సైదులు, రాజేష్, ఆనంద్, సత్యనారాయణ, లక్ష్మయ్య, కనకయ్య ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గానుగుబండ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, సర్పంచ్ పంగ వీరస్వామి, ఎంపీటీసీ పాకాల పరమేష్, మండల కోఆప్షన్ సభ్యుడు నాగుల్ మీరా, ఉప సర్పంచ్ భాస్కర్, వైద్యాధికారి నరేష్, కార్యదర్శి రామ్మూర్తి, నాయకులు పాల్గొన్నారు.

కళలను కాపాడుకోవడం అందరి బాధ్యత

గరిడేపల్లి : అంతరించిపోతున్న జానపద కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ప్రజా నాట్యమండలి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బాదే నర్సయ్య కోరారు. మంగళవారం మండలంలోని కీతవారిగూడెంలో నిర్వహించిన ప్రజానాట్య మండలి జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, రాములు, భద్రాచలం శ్రీను, సుకన్య, గోవింద్, రామన్న తదితరులు ఉన్నారు.

కార్మికుల ఆస్తి కాజేయాలని చూడడం దుర్మార్గం

హుజూర్‌నగర్ : కార్మికుల కార్యాలయ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని వారి ఆస్తిని కాజేయాలని చూడడం దుర్మార్గమైన చర్య అని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద మిల్లు డ్రైవర్లు దినసరి కూలీల గేట్ మీటింగ్‌లో సీఐటీయూ, బీఆర్‌ఎస్‌కేవీ, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఆ సంఘం నాయకులు శీలం శ్రీను, పచ్చిపాల ఉపేందర్, రాము, మల్లయ్య, సైదులు, జానయ్య, పర్వతాలు, వెంకన్న, సాయిబాబు, ఎర్రయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రీతి కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి



నిరసన తెలుపుతున్న మహిళా సమాఖ్య నాయకులు

హుజూర్‌నగర్ : మెడికల్ విద్యార్థిని ప్రీతి కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హుజూర్‌నగర్‌లో సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మహత్య విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు పి. మమత, ఎస్.తిరుపతమ్మ, ఎస్.సుక్కమ్మ, మైబూబీ, చిన్న మైబు, శైలజ, రేష్మ, ధనమ్మ, సావిత్రి, హుస్సేన్‌బీ, వీణ, ఫాతిమ, మైబు, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

నేరేడుచర్ల : వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీకి చెందిన మెడికో విద్యార్థిని ప్రీతినాయక్ మృతికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుచర్లలో నిర్వహించిన బీజేపీ పట్టణ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీజేపీ పట్టణ కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, నాయకులు రామ్మూర్తి, శ్రీను, నరేందర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, సైదులు, సైదిరెడ్డి, సతీష్, సతీష్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులున్నారు.

దుకాణాల నిర్వహణకు బహిరంగ వేలం

మఠంపల్లి : ప్రసిద్ధిగాంచిన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కిరాణ దుకాణం, క్యాంటీన్ నిర్వహణ, కొబ్బరి చిప్పలు సేకరించుకొనుట, పూలు అమ్ముకొనుటకు గాను ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కె.మహేందర్‌కుమార్ పర్యవేక్షణలో మంగళవారం బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరి చిప్పలు పోగు చేసుకొను హక్కు పాటను కోదాడ మండలం ఖానాపురం చెందిన వేముల గోపి రూ.1. 53 లక్షలకు వేలంలో దక్కించుకున్నారు. కాగా మిగిలిన పాటలకు సింగిల్ డిపాజిట్‌లో చెల్లించినందున రాష్ట్ర దేవాదాయ కమిషనర్‌కు సమాచారం అందజేయడం జరిగిందని, త్వరలోనే కమిషనర్ నిర్ణయం ప్రకారం ఆమోదం తెలపనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయకుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వశక్తితో విజయం సాధించాలి



మాట్లాడుతున్న సినీ హీరో సుమన్

హుజూర్‌నగర్ : స్వశక్తితో కష్టపడి విజయం సాధించాలని ప్రముఖ సినీ హీరో సుమన్ అన్నారు. స్వీయ సంరక్షణ కోసం కరాటేలో శిక్షణ పొందిన హుజూర్‌నగర్ ఆర్కిడ్ స్కూల్ విద్యార్థులకు మంగళవారం ఆ పాఠశాలలో ఆయన బెల్ట్‌లు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులని ఎవరైతే గౌరవిస్తారో వారు ఖచ్చితంగా జీవితంలో గెలుపు సాధిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, స్కూల్ హెచ్‌ఓడీ రాము దొంతిరెడ్డి, ఇన్‌చార్జ్ ప్రసాద్, నాగు ,రవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సినీ హీరో సుమన్‌కు సన్మానం..

హుజూర్‌నగర్‌లోని కొండిన్య ఫంక్షన్ హాల్‌లో గౌడ సంఘం నాయకులు ప్రముఖ సినీ హీరో సుమన్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావును సుమన్ సన్మానించారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి

అనంతగిరి : మండలంలోని వాయిల సింగారం మత్స్య సహకార సంఘంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని మంగళవారం మత్స్య సహకార సంఘం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లో హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం వాయిలసింగారం చెరువులో పట్టిన చేపలను విక్రయించగా వచ్చిన నగదు రూ.26 లక్షలను అధికారులు జిల్లా మత్స్యశాఖ బ్యాంకు ఖాతాలో జమచేయగా, సొసైటీ నూతన అధ్యక్షుడు కంటు నాగార్జున సంఘం సభ్యులకు తెలియకుండా వాడుకున్నారని ఆరోపించారు. ఈ విషయమై చైర్మన్ నాగార్జునను వివరణ కోరగా తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, చేపలు విక్రయించగా వచ్చిన రూ.25లక్షలలో 2017లో సహకార సంఘం అవసరాల నిమిత్తం నాటి చైర్మన్ రూ.9 లక్షల రుణం తీసుకోగా, అట్టి రుణాన్ని హైకోర్టు ఆర్డర్ ద్వారా తిరిగి పొందడం జరిగిందని తెలిపారు. సంఘం సభ్యుల నిర్ణయంతో జిల్లా బ్యాంకు ఖాతా నుంచి వాయిలసింగారం సొసైటీ బ్యాంకు ఖాతాలోకి రూ.16 లక్షలను బదిలీ చేసినట్లు తెలిపారు. ఆ నగదును 2021 నుంచి సొసైటీ అవసరాల నిమిత్తం సంఘం తీర్మానం మేరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కంటు వేణు, వేముల పుల్లయ్య, పోతురాజు వెంకటి, కంటు కృష్ణ, సాగల వెంకన్న, పెద్ద వెంకటేశ్వర్లు, లింగయ్య, పెద్ద చంద్రయ్య, రాములు పాల్గొన్నారు.

పామాయిల్ తోట పరిశీలన

చిలుకూరు : రైతులు వార్షిక పంటల సాగే కాకుండా దీర్ఘకాలిక పంటల సాగుకు మొగ్గు చూపాలని ఏఈఓలు శిరీష, ప్రణీతలు అన్నారు. చిలుకూరుకు చెందిన పాందూరి నాగరాజు సాగు చేసిన పామాయిల్ తోటను మంగళవారం వారు పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు ఉన్నారు.